క్లుప్తంగా

రైతులను మోసం చేసిన మోదీ



ఆర్మూర్: పీఎం మోదీ మూడు నల్ల చట్టాలతోపాటు నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకువచ్చి రైతులను మోసం చేశారని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయూకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రాష్ట్రాల్లో నూతన మార్కెట్ వ్యవసాయ విధానాన్ని అసెంబ్లీలలో తిరస్కరించే విధంగా ఒత్తిడి తేవాలన్నారు. రైతులు, కార్మికుల భాగస్వామ్యంతో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఆరు గ్యారంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. నాయకులు దేవారం, సారా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



ఆర్మూర్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ అన్నారు. ఈమేరకు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనిల్ కుమార్‌లు, నిఖిల్, మమత, వినోద్, సాయిరాజ్ పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



పెర్కిట్(ఆర్మూర్): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ కోరారు. ఈమేరకు ఆయన ఆర్మూర్‌కు చెందిన నాయకులతో కలిసి బుధవారం హైదరబాద్‌లోని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. గిరగాని బిక్షపతి గౌడ్, ఎర్ర శ్రీహరి గౌడ్, సత్యం, సలీం, సల్మాన్, అభిషేక్ పటేల్, మహేష్, రాకేష్ యాదవ్, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం



ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సనాతనం ధర్మం, మహా కుంభమేళా విషయంలో అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ అన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన నిర్వహించారు. మహా కుంభమేళా విజయవంతం కావడం కాంగ్రెస్ నేతలకు నచ్చడం లేదన్నారు. నాయకులు జెస్సు అనిల్, బీజేపీ నాయకులు పులి యుగేంధర్, రాజు, ఉదయ్‌గౌడ్, సాయినాథ్, సంజీవ్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని పసుపు పరిశోధన స్థానాన్ని సిరిసిల్లాలోని బాబు జగ్జీవన్ రాం వ్యవసాయ కళాశాల విద్యార్థులు బుధవారం సందర్శించారు. రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా బీఎ స్సీ అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం విద్యా ర్థులు పరిశోధన స్థానాన్ని సందర్శించగా, శాస్త్రవేత్తలు మహేందర్, శ్రీనివాస్‌గౌడ్ పసుపు పంటకు సంబంధించి సాగు విధానం, తెగుళ్ల, చీడ పీడలు, పంట ప్రాధాన్యత వివరించారు. పసుపు పంటపై చేస్తున్న పరిశోధలను తెలియజేశారు. పసుపు రకాలను వివరించడంతో పాటు, కుర్కుమిన్ గురించి అవగాహన కల్పించారు.

మాఘ స్నానాలకు పోటెత్తిన భక్తులు



కందకుర్తిలోని శివాలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



కందకుర్తిలోని పుష్కర ఘాట్ వద్ద గోదావరిలో పుణ్య స్నానాలు చేస్తున్న భక్తులు

రెంజల్(బోధన్)/బాల్కొండ: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బుధవారం మాఘ (మౌని) అమావాస్య సందర్భంగా నదీస్నానం ఆచరించడానికి భక్తులు పుష్కరఘాట్లకు పోటెత్తారు. ఉమ్మడి జిల్లాతో పాటు మహారాష్ట్ర నుంచి రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమ పుష్కరక్షేత్రానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నదీ స్నానాలు ఆచరించారు. పలువురు భక్తులు నదిలో తెప్పలు వదిలి మొక్కులు చెల్లించుకున్నారు. పిండి వంటలను తయారు చేసి తెప్పలపై నైవేద్యంగా సమర్పించారు. మూడు నదుల త్రివేణి సంగమ పుష్కరక్షేత్రంలో స్నానాలను ఆచరించడం వల్ల పుణ్య ఫలం లభిస్తుందని భక్తుల నమ్మకం. భక్తులు భారీగా తరలిరావడంతో ట్రాఫిక్ సమస్యతో వాహనవారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అంచనాలకు మించి భక్తులు రావడంతోపాటు పోలీసులు సకాలంలో రాకపోవడంతో గంటల తరబడి వాహనదారులు వేచిఉండాల్సివచ్చింది. మెండోరా మండలం పోచంపాడ్ వద్ద గల పవిత్ర గోదావరిలో స్నానమాచరించుట భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.





కందకుర్తిలో నదిలో వదిలేందుకు తెప్పలను సిద్ధం చేస్తున్న భక్తులు.. గంగాహారతి ఇస్తున్న ప్రవీణ్ మహారాజ్

గ్రామ దేవతలకు జలాభిషేకం



బాల్కొండ: మండలంలోని బస్సాపూర్ గ్రామంలో మాఘ అమావాస్య కావడంతో గ్రామస్తులు గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. ముందుగా పవిత్ర గోదావరికి కాలినడకన వెళ్లి గంగానీళ్లను తీసుకు వచ్చారు. అనంతరం గ్రామంలో వలగొడుగుతో, డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. మల్లన్న, హనుమాన్, పోశమ్మ, ఆలయాల్లో జలాభిషేకం నిర్వహించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



తొండాకూర్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్ రావు



డొంకేశ్వర్ స్కూల్‌లో..

డొంకేశ్వర్(ఆర్మూర్): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రావు అన్నారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు డొంకేశ్వర్ మండలంలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సందర్భంగా ఎంపీడీవో బుధవారం పలు పాఠశాలలను సందర్శించారు. డొంకేశ్వర్, తొండాకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అక్కడే ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను కూడా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఎంపీవో లక్ష్మీప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రవి ఉన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం వంట సరుకులను పరిశీలించారు.



ఆర్మూర్ పట్టణంలో..

అంకాపూర్‌లో నల్గొండ రైతుల పర్యటన



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని నల్గొండ జిల్లా నర్సింగ్‌పూర్ గ్రామ రైతులు బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా రైతులు గ్రామంలోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన విత్తనశుద్ధి కర్మాగారాలు, నీటి నిలువ తొట్టిలను పరిశీలించారు. అంకాపూర్ రైతులు చేపడుతున్న అంతర పంటల సాగు, వాణిజ్య పంటల గురించి గురడిరెడ్డి కాపుసంఘం మాజీ కార్యదర్శి కేకే భాజన్నను అడిగి తెలుసుకున్నారు. ఏఈవో సవిత, జీపీ కార్యదర్శి హారిక పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



పెర్కిట్(ఆర్మూర్): ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని, వాటిని అలవాటుగా మార్చుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆర్మూర్ ఎంవీఐ వివేకనందరెడ్డి అన్నారు. చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంవీఐ ముఖ్య అతిథిగా హాజరై, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రకాష్, క్లబ్ ప్రతినిధులు రజనీష్ కిరాడ్, ఆనంద్, ఖాందేష్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ **వైభవంగా చిలుకల చిన్నమ్మ జాతర**



బాల్కొండ: మండలంలోని శ్రీరాంపూర్ గ్రామంలో చిలుకల చిన్నమ్మ జాతర బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవత విగ్రహమూర్తులను ఉదయం గంగాస్నానానికి డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పించారు. సల్లాంగా సూడలమ్మా అంటు పసుపు కొమ్ములను కానుకగా సమర్పించారు. శ్రీరాంపూర్ ఎస్సారెస్పీలో ముంపు గ్రామం కావడంతో ఎస్సారెస్పీలో ముంపుకు గురై ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో నివాసం ఉంటున్న ప్రజలు తమ మొక్కులను తీర్చుకొనుటకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

■ **అయ్యల గుట్టపై..**



వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామంలో బుధవారం అయ్యల గుట్ట జాతర భక్తిశ్రద్ధలతో జరిగింది. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూజారులు దేవతామూర్తులకు అభిషేకం, యజ్ఞము, బలిహరణం, గుట్టచుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన ని ర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు వీడీసీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

■ **నేటినుంచి అగ్గిమల్లన్న జాతర**

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని జీజీ నడ్కుడలో గురువారం నుంచి అగ్గి మల్లన్న జాతర ప్రారంభం కానుంది. ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీడీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. తొలిరోజు స్వామివారి ఊరేగింపు, కళ్యాణం, 31న స్వామివారి బోనాలు, ఫిబ్రవరి 1న రథోత్సవం, 2న నైవేద్యాల సమర్పణ, 3 అగ్గిగుండం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

■ **ఘనంగా ఏకచక్రేశ్వర ఆలయ ఆవిర్భావోత్సవాలు**



బోధన్‌రూరల్: పట్టణంలోని ఏకచక్రేశ్వర ఆలయం ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం బహుళ పుష్యమాస అమవాస్య సందర్భంగా దేవాదాయ ధర్మదాయ శాఖ, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

హోటళ్లు, బేకరీల తనిఖీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హోటల్స్, బేకరీలను బుధవారం తనిఖీలు చేసినట్లు మున్సిపల్ సానిటరీ ఎస్సై గజానంద్ తెలిపారు. అలాగే సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణాలకు, పరిశుభ్రతలేని హోటల్స్, బేకరీలకు జరిమానా విధించినట్లు తెలిపారు. ఇంజనీర్ పూర్ణమాళి, సిబ్బంది ప్రశాంత్, నరేష్, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కఠినంగా శిక్షించాలి

రుద్రూర్: పంజాబ్‌లో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోటగిరి మండల మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. కోటగిరిలో బుధవారం వారు అంబేడ్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేశారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు మిర్జాపూర్ చిన్నసాయన్న, సైదయ్య, రాములు, గంగారాం, శంకర్, జీవన్, రమేష్ ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మాక్లూర్: మండలంలోని ముల్లంగి(బి) గ్రామస్తులు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఆర్మూర్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల నూతనంగా 4పథకాలు ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. విండో చైర్మన్ బూరోల్ల అశోక్, పార్టీ గుంజ్లి గ్రామ అధ్యక్షుడు శ్రీనువాస్, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.




సంక్షిప్తం

సంక్షేమ పథకాలు అందరికీ అందించాలి

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు అయేషా ఫాతిమా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై యేడాది గడిచినా ఇప్పటికీ అన్ని గ్రామాలకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని గ్రామాల్లోని ప్రజలకు పథకాలు అందించాలన్నారు.

పాఠశాలకు మానిటర్ వితరణ



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు స్థానిక టీచర్ రాధాబాయి బుధవారం కంప్యూటర్ మానిటర్‌ను వితరణ చేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం ప్రారంభించారు. ఏఎంసీ డైరెక్టర్ ఊషన్న, నాయకులు నరేష్ గౌడ్, సంజీవ్, షేక్ సమీర్, విజయ్, రాజేశ్వర్, నవీన్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు నరేందర్ వర్ధంతి సభ



నందిపేట్(ఆర్మూర్): నందిపేటలో ఏబీపీకేఎంస్ ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టు మల్లెపూల నరేందర్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు గంగాదర్, సుమీక్ష, సురేఖ, సుప్రజ, రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్మిషన్ల ప్రారంభం


ఆర్మూర్‌టౌన్: మామిడిపల్లిలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ ఫహిద ఫిర్దోస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయన్నారు. వివరాల కోసం 7995057941 సంప్రదించాలన్నారు.

వార్డు అధికారుల నియామకం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో 36 వార్డులకు సంబంధించి వార్డ్ అధికారులను నియమించినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు బుధవారం తెలిపారు. పారిశుధ్యం, నీటి సరఫరా, పన్నుల వసూలు, మొక్కల సంరక్షణ, వీధిదీపాల నిర్వహణ మొదలగు వాటికి సంబంధించి ఆయా వార్డులలో ఉన్న అధికారులను ప్రజలు సంప్రదించాలన్నారు.

పెంపుడు కుక్కలకు టీకాలు

రుద్రూర్: మండలకేంద్రంలోని పశువైద్య కేంద్రంలో బుధవారం జంతుసంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేశారు. మండల పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సాయిరాజ్, ఆస్పత్రి సిబ్బంది గంగారాం, తదితరులు పాల్గొన్నారు



ఉపాధ్యాయులకు సన్మానం



వర్ని: మండలంలోని తగిలేపల్లి ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఏడుగురు ఉపాధ్యాయులను బుధవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. వీడీసీ ప్రతినిధులు గుజ్జ శంకర్, గైని గోపి, గుజ్జ అశోక్, హెచ్‌ఎం రత్నాకర్, తొంట శంకర్ పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ శిబిరం

బాల్కొండ: మండలంలోని కిసానగర్ భవిత కేంద్రంలో బుధవారం సమగ్రశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లల కోసం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఎంఈవో రాజేశ్వర్, వైద్యురాలు అరుణ, రాజనర్సయ్య పాల్గొన్నారు.

భీమ్‌గల్‌కు రూ.11.50 కోట్లు మంజూరు

మోర్తాడ్: భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం కోసం రూ.11.50 కోట్ల నిధులు మంజూరైనట్లు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల వితరణ

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ ప్రైమరీస్కూలు విద్యార్థులకు యువ రైతు బాక్సింగ్ అకాడమీ చైర్మన్ కానూర్ సంజీవ్ వితరణ చేసిన క్రీడా దుస్తులను బుధవారం స్థానిక సొసైటీ చైర్మన్ లింబారెడ్డి అందజేశారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోగేంద్రనాథ్ మండల్‌కు నివాళి

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామంలో బుధవారం అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో మహాప్రాణ జోగేంద్రనాథ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్‌తో కలిసి జోగేంద్రనాథ్ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశరని పేర్కొన్నారు. బాబూరావు, శ్రీను, దర్ల బాబూరావు, స్టీవెన్, లక్కీ, నిఖిలేష్,విశ్వనాథ్, సాయి, రోహిత్ పాల్గొన్నారు.

వర్ధంతిసభను జయప్రదం చేయాలి

ఆర్మూర్: ఉద్యమ నాయకుడు వేములపల్లి కిరణ్‌కుమార్ వర్ధంతిసభను విజయవంతం చేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు అనిష్ అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం నిర్వహించే వర్ధంతిసభకు నాయకులు తరలిరావాలన్నారు.

డ్రంకన్‌డ్రైవ్ కేసుల్లో పలువురికి జైలు

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో ఇటీవల పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ఒకరు మద్యం తాగి వాహనం నడుపుతు పట్టుబడ్డట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తి జింక గంగాధర్‌ను కోర్టులో హాజరు పర్చగా జడ్జి రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు ఆయన బుధవారం తెలిపారు.

బాల్కొండ: మెండోరా మండలం వెల్కటూర్‌కు చెందిన చల్ల చంద్రశేఖర్ ఇటీవల మద్యం తాగి వాహనం నడుపుతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. వారు అతడిని ఆర్మూర్ కోర్టులో హాజరుపర్చగా జడ్జి రెండు రోజుల జైలు శిక్ష విధించాడని ఎస్సై నారాయణ తెలిపారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన సాదుల్లా శ్రీనివాస్ ఇటీవల మద్యం తాగి వాహనం నడుపుతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. అతడిని కోర్టులో హాజరుపర్చగా 2రోజుల జైలు శిక్షను జడ్జి విధించినట్లు ఎస్సై అనిల్‌రెడ్డి పేర్కొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – స్కైయ్ ఫోర్స్(హిందీ)-12.25, 6.30, గేమ్ ఛేంజర్ (తెలుగు)- 3.10, పుష్ప-2(తెలుగు)-9.15
- స్క్రీన్-2 – సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00,10.00
- స్క్రీన్-3– డాకు మహారాజు (తెలుగు)- 10.15, 10.10, హత్య(తెలుగు)-1.20, ఐ డెంటిటీ(తెలుగు)-4.25, గాంధీ తాత చెట్టు (తెలుగు)-7.40
- స్క్రీన్-4 సంక్రాంతికి వస్తున్నాం - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఐడెంటిటీ(తెలుగు)-1.30, డాకు మహారాజు -4.30 10.20, గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20
- స్క్రీన్-2 సంక్రాంతికి వస్తున్నాం -11.00, 1.30, 4.30, 7.20, 10.00
- స్క్రీన్-3 స్కై ఫోర్స్(హిందీ)- 11.00, 1.50, 4.50, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00, 10.00
- స్క్రీన్-2 స్కై ఫోర్స్(హిందీ)-10.50, 1.35, 7.25, 10.10; డాకు మహారాజు (తెలుగు)- 4.20
- స్క్రీన్-3 తొలిమనసు(తెలుగు)-11.05; గాంధీ తాత చెట్టు(తెలుగు)-2.10 8.00; గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40; హత్య(తెలుగు)-10.30
- స్క్రీన్ -4 డియర్ కృష్ణ(తెలుగు)-11.00; ఐ డెంటిటీ(తెలుగు)-1.45; హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00; డాకు మహారాజు(తెలుగు)-7.20; పుష్ప-02(తెలుగు)-10.25

- లలితామహల్ గేమ్ ఛేంజర్(తెలుగు)
- దేవి డాకు మహారాజు(తెలుగు)
- నటరాజ్ స్కై ఫోర్స్(హిందీ)
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,500	వెండి(కిలో)	94,800
22 క్యారెట్స్	76,275		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800